

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

గురువారం 22, మే 2025 పేజీలు - 8


# రాష్ట్రంలో ప్రజా పాలన కాదు... కమిషన్ల పాలన...

- ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయి
- పాలన చేతకాని దద్దమ్మ ప్రభుత్వం
- టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్రంలో ప్రజా పాలన కాదు... కమిషన్ల పాలన కొనసాగుతుందని ఇలాంటి కమిషన్ల గురించి ప్రజల దృష్టిని మళ్ళించడానికి కమిషన్ల ఏర్పాటు డ్రామాలు చేస్తున్నారని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బుధవారం నల్గొండలో ఎస్సీ, ఎస్టి కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ వివాహానికి వచ్చిన సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడారు. గత 17 నెలలుగా పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్ములేని దద్దమ్మ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అన్నారు. తీసుకునే కమిషన్ల మీద ఇవ్వాళ రాష్ట్రము మొత్తం గగ్గోలు పెడుతుందని, చిన్న చిన్న వర్క్స్ చేసుకునే కాంట్రాక్టర్స్ సెక్రటేరియట్‌కి వచ్చి 20%, 30% కమిషన్లు తీసుకునే ప్రభుత్వం అని ధర్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. చివరకు మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం కమిషన్లు లేనిది, పైసలు లేనిది ఈ ప్రభుత్వంలో పనులు కావడం లేదని బహిరంగంగానే చెప్తున్నారని విమర్శించారు. ప్రజా పాలన కాస్త కమిషన్ల పాలనగా మారిపోయిందని ఇదంతా మీ మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంట్రాక్టర్లు చెప్తున్నదే అన్నారు. రేవంత్ రెడ్డిని నల్లగొండ రైతుల తరుపున, ప్రజల తరుపున అడుగుతున్నా. ఎస్ఎల్‌బిసి టన్నెల్ కూలి పోయి రేపటితో మూడు నెలలు అవుతుందని ఇలాంటి పురోగతి లేదన్నారు. కానీ మీ కమిషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బిసి సొరంగం కూలి పోతే అందులో చుక్కుకుపోయిన వారి శవాలను తీయలేక పోయారని ఎద్దేవ చేశారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటి వరకు అందుకు కారణమైన సంస్థపై విచారణ లేదు... చర్యలు లేవన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు రెండు సార్లు కొట్టుకుపోతే దాని మీద చర్యలు లేవని, కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రాజెక్ట్‌గా ప్రచారం చేసే కుట్రలు చేస్తున్నాయి. ప్రజలకు అన్ని వాస్తవాలు తెలుసన్నారు. కమిటీల పేరిట, కమిషన్ల పేరిట కాలయాపన చేస్తూ ఆరు గ్యారంటీల నుంచి ప్రజల దృష్టి మళ్లీస్తు 420 హామీల అమలను పట్టించుకోవడం లేదు వీటి అమలు కోసం ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే సమస్యే లేదన్నారు. మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా... ఎన్ని డ్రామాలు ఆడినా అవన్నీ దూది పింజాల్లా తెలిపోతాయని ముమ్మాటికీ న్యాయం, ధర్మం గెలుస్తాయి. తెలంగాణకు మేలు చేసిన వారిని ఆ దేవుడు కాపాడుతారన్నారు. ముమ్మాటికీ తెలంగాణ ప్రజలు తిరగబడి కాంగ్రెస్‌ప్రభుత్వానికి బుద్ధి చెప్తారన్నారు. కేటీఆర్ వెంట సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్, బోనగిరి దేవేందర్ తదితరులు ఉన్నారు.

# కాళేశ్వరం పేరుతో లక్షకోట్ల ప్రజాధనం దుర్వినియోగం

- గత పాలకుల తీరుతో పదేళ్ల కృష్ణనది జలాల పంపకాలలో తెలంగాణకు అన్యాయం
- మూడు లిఫ్ట్ ఇరిగేషన్‌ల ద్వారా 71,000 ఎకరాలకు సాగునీరు
- ఇరిగేషన్ పథకాలలో భూసేకరణ చేసిన వెంటనే నష్టపరిహారం
- చింతలపాలెం మండలంలో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలకు భూసేకరణ జూలై నాటికి పూర్తి చేయాలి
- ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు ఇందిరాగాంధీ ఎత్తిపోతల పథకంగా నామకరణం
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి




చింతలపాలెం,మేజర్‌న్యూస్ః కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అంజనిసిమెంట్ ఆడిటోరియంలో రాజీవ్‌గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్, నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంల పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్‌తో కలసి మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణానది జలాల పంపకంలో బ్రిటిష్ ట్రిబ్యునల్ పై గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో దక్షిణ తెలంగాణ ఎడారి లాగా మారిందని

మిగతా 2లో

# నిత్య కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో బుధవారం ఆర్జిత సేవలు పునః ప్రారంభం ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.



# విద్యార్థులకు లౌడ్ రీడ్ ద్వారా పాఠాలు నేర్పించాలి

- కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బీద కుటుంబం విద్యార్థులకు చదువుతూనే పేదరికం పోయి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అని కలెక్టర్ అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని బీచ్ మహిళ హైస్కూల్లో జరుగుతున్న టీచర్స్ ట్రైనింగ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించి టీచర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి వారికి మంచిగా అర్థం అయ్యే విధంగా బోధన అందించాలన్నారు. పేద విద్యార్థులకు మంచిగా చదువు చెప్పి వారి జీవితాల్లో వెలుగులు కురిపిస్తే విద్యార్థులకు అంతకమించినది ఇంకొకటి ఉండదన్నారు. టీచర్లు విద్యార్థులకు మంచి చదువు అందిస్తే ఉన్నత స్థాయికి వెళ్లడం ద్వారా పేదరికం తొలగి పోతుందన్నారు. తర తరాల తల రాతలు మార్చేది చదువు ఒక్కటే అని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లౌడ్ రీడ్ ద్వారా టీచర్లు పాఠాలు చెప్పి ఒకటికి రెండుసార్లు వ్రాయించాలన్నారు. విద్యార్థులకు స్లిప్ టెస్ట్‌లు పెట్టి అందులో



వెనుకబడిన వారిని కేటగిరి వైజ్‌గా తీసుకొని వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క విద్యార్థి పాస్ అయ్యే విధంగా టీచర్లు చర్య తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి జీవితానికి అండగా నిలవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్లు సంబంధిత ట్రైనర్లు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : నల్గొండ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి హిందుజా వైద్యానికి భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బోధిధర్మ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకురాలు కొయ్యడ సంధ్య, సంస్థ అధ్యక్షుడు సీత భాస్కర్, ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి చింత కిందికిరణ్, సహాయ కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, సీత కృష్ణ, కోశాధికారి కొండమడుగు మల్లేష, సహాయ కోశాధికారి కడవేరు శేఖర్, సభ్యులు కొయ్యడ లింగస్వామి, రణం రాజశేఖర్, దోర్నాల రత్నం, భామండ్ల రాజు, సిరిమల పరమేష్, జింకల యాదగిరి, చేరాల లింగస్వామి, కృష్ణ, ఐల్లయ్య ఉన్నారు.

# ఘనంగా జలగం జనార్ధన్ వర్ధంతి




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జలగం జనార్దన్ అలియాస్ జన్ను సార్ నాలుగవ వర్ధంతిని బుధవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడిగా ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా జన్ను సార్ సేవలు మరల లేనివని, జిల్లాలో ఏ ప్రాంతంలోని కామ్రేడ్‌కు సమస్య వచ్చినా దాని పరిష్కారం కోసం జెన్ను సారు కృషి చేసేవారని, సూర్యాపేట, నల్గొండ, భువనగిరి ప్రాంతాల్లో పార్టీని పటిష్టం చేయడం కోసం ఎంతగానో కష్టపడ్డారని, అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం జీవించారని, ఎన్నో శత్రు దాడులను, పోలీసు నిర్బంధాలను అధిగమించి ప్రజలే జీవితంగా బ్రతికారని, కార్యకర్తలకు విప్లవ పాఠాలు చెప్పే గురువుగా జలగం జనార్ధన్ నుండి జన్ను సారుగా మారారని, తెలంగాణ ఉద్యమంలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా క్రియాశీలకంగా పని చేశారని, సూర్యాపేటలో జేఏసీకి పెద్దదిక్కుగా ఉండి నడిపించారని, జన్నుసారు 2021 మే 21న కరోనా కాటుకు బలయ్యారని, జన్ను సారు భౌతికంగా దూరమైన ఆయన చూపించిన మార్గం ఆయన నేర్పిన క్రమశిక్షణతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని, జన్ను సారు ఆశించిన సమ సమాజం కోసం పోరాడుతామని ఆ దిశగా ఎన్ని అడ్డంకులు వచ్చినా అధికమిస్తూ ముందుకు పోతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతగళ్ళ నరసింహ, గోరుగంటి ముత్యాలు, సుధాకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పేరుతో లక్షకోట్ల ప్రజాధనం దుర్వినియోగం

*(మొదటిపేజీ తరువాయి)*

తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు 811 టిఎంసీలు కేటాయించగా 512 టిఎంస్‌లు 66 శాతం ఆంధ్రాకు, 299 టీఎంసీలు 34 శాతం తెలంగాణకు అని జరిగిన లిఖిత పూర్వక ఒప్పందంపై గత పాలకులు ఒప్పుకుని తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సిఎం, ఇరిగేషన్ మంత్రిగా నేను నిపుణులు,న్యాయ కోవిదుల సలహాలు తీసుకుని కృష్ణా జలాల పంపకంలో 70 శాతం తెలంగాణకు తీసుకవచ్చేలా కేసు రిఓపెన్ చేయించి ట్రిబ్యునల్‌కి ఇరిగేషన్ మంత్రిగా స్వయంగా హజరై వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి కృష్ణా జలాలలో నీరు కేటాయించకపోయిన గత ప్రభుత్వం నిశ్శబ్ధంగా ఉందని మేము వచ్చాక నీటి కేటాయింపు కోసం పోరాడుతున్నామని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.38 వేల కోట్లతో తుమ్మడిహట్టి వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాణిహిత చేవేళ్ల ప్రాజెక్టు పనులు మొదలు పెట్టగా దానిని రద్దు చేసి మేడిగడ్డ పదేళ్లు కాళేశ్వరం పేరుతో కాలయాపన చేస్తూ లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని అవే నిధులతో కృష్ణా నదిపై భీమా, నెట్టెంపాడు, కోయిలసాగర్,కల్వకుర్తి,డిఎండి,ఎస్ఎస్‌బిసి టన్నెల్, గోదావరిపై దేవాదుల, సీతారామ ప్రాజెక్టులు పూర్తి అయ్యేవని మంత్రి తె తెలిపారు. నక్కగూడెం ఇరిగేషన్ పై మాట్లాడుతూ 2008లో పనులు మొదలుపెట్టి 2012లో పూర్తిచేసి రైతులకు సాగునీరు అందచేశామని, 2018 నుండి మరమ్మత్తులు చేపించకుండా పక్కన పెట్టడంతో రైతులు ఇబ్బంది పడ్డారని, మరలా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 37.70 కోట్ల రూపాయలతో నక్కగూడెం, చింత్రియాల, కిష్టాపురం, తమ్మారం 3200 ఎకరాలు సాగులోకి వస్తుందని 2025 ఆగస్టు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భూమికింద వేసిన పైపులు కూడా రైతులకు నష్టపరిహారం ఇచ్చామని తెలిపారు. ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కింకు ఇందిరాగాంధీ ఎత్తిపోతల పథకంగా నామకరణం చేయడం జరిగిందని, ఈ స్కీం ద్వారా రూ.1450 కోట్లతో మఠంపల్లి మండలంలో 20500 ఎకరాలు, మేళ్లచెర్వు మండలంలో 15800 ఎకరాలు, చింతలపాలెం మండలంలో 16700 ఎకరాలు మొత్తం 53000 ఎకరాలు సాగులోకి తీసుకుని రావడం జరుగుతుందని, 2026 ఆగస్టు నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జునసాగర్‌లో నీరు లేకపోయిన కృష్ణానది నుండి ముక్త్యాల కాల్వలో నీరు ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్‌గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను రూ.394 కోట్ల రూపాయలతో మేళ్లచెర్వు, కోదాడ, హుజూర్‌నగర్, చింతలపాలెం, చిలుకూరు మండలాల పరిధిలోని 12 గ్రామాలకు చెందిన 14100 ఎకరాలు సాగులోకి తేవడం జరుగుతుందని, 2026 మే నాటికి పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ మూడు స్కీంల ద్వారా 71000 ఎకరాలు సాగులోకి రావడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడనా ఇరిగేషన్ పథకాలకు సంబంధించి భూసేకరణ చేస్తే రైతుకు న్యాయబద్దంగా వెంటనే నష్టపరిహారం అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మూడు లిఫ్టల ఇరిగేషన్‌లకు సంబంధించి భూసేకరణకు రైతులు సహకరించాలని, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ప్రజలకు తెలియచేయాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్‌ను, ఆర్డీవోలకు తెలిపారు. ఎక్కడైనా లిఫ్ట్ ఇరిగేషన్‌లకు మరమ్మత్తులు ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలకు సంబంధించిన రైతుల నుండి భూసేకరణ పనులు పూర్తిచేసి, నష్టపరిహారం అందచేసి ఇరిగేషన్ అధికారులకు అందచేస్తామని వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ సీఈ రమేష్‌బాబు, ఎస్ఈ శివధర్మతేజ, డీఈలు చారి,హరికిషోర్,తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపిడివో భూపాల్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల కర్షకులకు అండగ నిలిచేది కమ్యూనిస్టులే



మునగాల, మేజర్‌న్యూస్ : కార్మికుల కర్షకుల మధ్యతరగతి జీవులకు అండగా నిలిచేది కమ్యూనిస్టు లే నాని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నా చంద్రశేఖర్ అన్నారు బుధవారం మునగాల మండల కేంద్రంలో జరిగిన మండల మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చట్ట సభల్లో సీట్లు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల మధ్య నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులని ఉన్నారు. మునగాల పరగానాలు భూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ సాయుధ పోరాటం లో నిజాం నిరంకుశ పాలనలో వ్యతిరేకంగా పోరాటాలు చేసిన గడ్డ మునగాలని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో దేశ సమగ్రతకు సమైక్యతకు కమ్యూనిస్టులు అంకితమై పని చేస్తున్నారని ఎలాంటి ప్రతిఫలక్ష లేకుండా పనిచేస్తున్న లక్షలాది మంది కార్యకర్తలు నుండే సిపిఐ 100 సంవత్సరాలుగా సజీవంగా ఉందని అన్నారు. అంతకుముందు సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ జెండాను ఎగరవేశారు. సిపిఐ మండల కార్యదర్శిగా చిలంచర్ల ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ కృషి చేస్తానని, గ్రామ గ్రామాన గ్రామ కమిటీలు వేసి పార్టీ మరింత పుంజుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాఘవరెడ్డి శ్రీనివాస్, సాలె రవి శివా నాయక్, ప్రజాసంఘాల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ దంపతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## ఇంద్రమ్మ ఇండ్లలో స్థానం కల్పించాలి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన దివ్యాం గ దంపతులు గౌటి మల్లేష్ భార్య శ్రీ చంద్ర దంపతులు ఇద్దరు చెవిటి మూగ దివ్యాంగులు వీరిని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని అంతే కాకుండా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్లల్లో స్థానం కల్పించాలని నిరుపేదలైన దివ్యాంగ దంపతులను అధికారులు గుర్తించి వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. అంతేకాకుండా మాకు ఎలాంటి భూమి ఆస్తులు లేవని ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి మా దివ్యాంగ దంపతులకు న్యాయం చేయాలని దివ్యాంగ దంపతులు కోరారు. సొంత ఇల్లు కూలిపోవడంతో గత పది సంవత్సరాలుగా కిరాయి ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నామని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కూడా దరఖాస్తు చేశామని దివ్యాంగుల మనోవేదనను ఆలకించాలని కోరారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా సహాయ సహకారాలు అందించాలని దివ్యాంగ దంపతులు కోరారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా గౌలికర్ నర్సింగ్ రాజు జన్మదిన వేడుకలు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ మెట్ల దారివద్ద గౌలికర్ నర్సింగ్ రాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ టీటీడీ లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ వడ్లోజు వెంకటేష్ గౌలికర్ నర్సింగ్ రాజు జన్మదినము సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వైకుంఠ ద్వారం వద్ద 50 కేజీల కేకును కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు...విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. యాదగిరిగుట్ట పట్టణ వాసులు స్థానికులు, స్నేహితులు గౌలికార్ నర్సింగ్ రాజ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ఆలయములో గౌలికర్ నర్సింగ్ రాజ్ పేరు పై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధుమతి, పద్మ, పద్మనాభం శివ, అమ్ములు, జగదీశ్వరి, పద్మనాభం మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.





# పిడుగుపాటుకు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్





హుజూర్‌నగర్ రూరల్, మేజర్ న్యూస్ ః పట్టణంలో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షానికి మున్సిపాలిటి పరిధి లోని 8వ వార్డు చెందిన చిలకబత్తి శాంతమ్మ ఇంట్లో పిడుగు పడటం తో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరి గింది. ఈ ఘటనలో రెండు ఇన్వర్టర్లు, నాలుగు ఫ్యాన్లు, టీవీ కాలిపోయినట్లు బాధితురాలు శాంతమ్మ తెలిపారు. సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

# మంత్రి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కోదాడలో ఎమర్జెన్సీగా లాండింగ్



కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫ్రాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి బుధవారం హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గం పర్యటన సందర్భంగా హైదరాబాద్ నుండి హెలికాప్టర్‌లో బయలుదేరిన మంత్రి ఉత్తమ్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ మార్గమధ్యలోకి రాగానే ఒకసారిగా వాతావరణంలో మార్పులు రావడంతో భారీ గాలులు వర్షం పడటంతో పైలట్ అప్రమత్తమై హెలి కాప్టర్‌ను కోదాడలో ల్యాండింగ్ చేసినట్లు తెలుస్తుంది. అక్కడనుండి మంత్రి ఉత్తం రోడ్డు మార్గాన హుజూర్‌నగర్‌లో పర్యటనకు బయలుదేరి వెళ్లారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఒకటి రెండు కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం వర్షం పెద్దగా ఉండటంతో కార్యక్రమాలు మిగతా కార్యక్రమాలు అన్నిటిని రద్దు చేసినట్లు పలువురు అధికారులు తెలిపారు. హుజూర్‌నగర్‌లో పర్యటన అనంతరం కోదాడ నియోజకవర్గంలోని అనంతగిరి మండలం శాంతినగర్ ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ పై సమీక్షలో పాల్గొన పాలసీ ఉండటంతో అది కూడా రద్దయింది.

# అర్థవంత బోధనకై శిక్షణ

కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు ఆసక్తికరంగా, అర్థవంతంగా బోధన జరిపేం దుకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ బోధ పడుతుం దని మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ తెలిపారు. శిక్షణలో భాగంగా రెండో రోజు బుధవారం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక భాషా గణిత భావనలను కృత్యాధార పద్ధతిలో విద్యార్థులకు నేర్పేందుకు నూతన సాంకేతికత ను ఉపయోగించి బోధనను మరింత సులువుగా చేసేందుకు అందిస్తున్న ఈ శిక్షణను ఉపయోగించుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానంతో పాటు ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్‌లో శిక్షణ ఉంటుం దని తెలిపారు. వివిధ సామాజిక నేపథ్యమున్న విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి తననుగుణంగా బోధనను ఆసక్తికరంగా చేస్తూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీలు రామా నాయక్, వేణుబాబు, పద్మ, రవిచందర్, అజీముద్దీన్, సుమయ్య పర్వీన్, అంకులయ్య, ప్రవంతి, సీఆర్పీలు పాల్గొన్నారు.



# కోదాడలో భారీ ఈదురుగాలు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షం

## పిడుగుపాటుకు 39 గొర్రెలు మృతి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గంలో పల్లోట్ల బుధవారం అకస్మా త్తుగా వాతావరణంలో మార్పు వచ్చి నల్లటి మబ్బులు కమ్మి భారీ ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. అకస్మాత్తుగా వర్షం రావడంతో గాలి వానకు వర్షానికి శుభకార్యాలు జరుపుకునే వారికి ఇబ్బంది కలిగించింది. ఇదిలా ఉండగా భారీగా ఉరుములు మెరుపులు రావడంతో పాటు కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామం శివారులో పిడుగు పడి అక్కడ చెట్టు కింద ఉన్న గొర్రెల్లో 39 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్రెల కాపరికి భారీ నష్టం రావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఇస్రో శిక్షణా తరగతులకు ఎంపికైన కోదాడ విద్యార్థులు



కోదాడ, మేజర్‌న్యూస్ : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పాఠశాల స్థాయి విద్యార్థులకు రిమోట్ సెన్సింగ్ పరిజ్ఞానం మరియు భూభౌతిక సమాచార వ్యవస్థల మీద వేసవి శిక్షణా తరగతులను ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ కార్యాలయం నందు జూన్ 23 నుంచి 27, 2025 వరకు నిర్వహించనున్నారని, దీనికి సంబంధించి ఏప్రిల్ నెలలో దేశ వ్యాప్తంగా ఆసక్తి ఉన్న విద్యార్థులకు నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్షలో కోదాడ శివా రులోని తేజ విద్యాలయలో పదవ తరగతి చదువుతున్న ఎసిరెడ్డి శ్రీవల్లి, తూనుగుం ట్ల సమజ్ఞ ఎంపికయ్యారని, ఇందుకు సంబంధించి ఇస్రో కేంద్ర కార్యాలయం నుండి మెయిల్ ద్వారా బుధవారం సమాచారం వచ్చినట్లు ప్రిన్సిపాల్ రమాసో మిరెడ్డి తెలిపారు. ప్రతిష్ఠాత్మకంగా ఇస్రో నిర్వహిస్తున్న విజ్ఞానదాయకమైన వేసవి శిక్షణ తరగతులకు కోదాడ లాంటి చిన్నపట్టణం నుంచి విద్యార్థులు ఎంపిక కావ డం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మరింత స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ప్రిన్సి పల్ రమాసోమిరెడ్డి అన్నారు. ఎంపికైన విద్యార్థులను డైరెక్టర్ సోమిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఎంఐఎం నాయకులు హాసద్‌ఉద్దీన్ ఓవైసి వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ముస్లింలని సంగటితం చేయడానికి నల్గొండకు వస్తున్న నేపథ్యంలో బిజెపి నాయకులను పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్టు చేసి వారిని సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయినా వారిలో బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్ నాయక్, పొనుగోటి మహేష్ వున్నారు.

# నెట్ బాల్ టోర్నమెంట్‌లో సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

## సబ్ జూనియర్ నెట్ బాల్ బాలికల విభాగంలో నల్లగొండ జిల్లా జట్టుకు రెండవ స్థానం



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : జనగామ జిల్లా బతుకమ్మ కుంట స్టేడియంలో ఈనెల 15, 16, 17, 18వ తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ టోర్నమెంట్ బాలికల విభాగంలో నల్లగొండ జిల్లా జుట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండవ స్థానం సాధించారని, నల్లగొండ జిల్లా జట్టు రెండవ స్థానం సాధించడంలో సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు కీలక పాత్ర పోషించారని ఉమ్మడి నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జె.కిరణ్ కుమార్ తెలిపారు. ఈరోజు స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ టోర్నమెంట్ బాలికల విభాగంలో పాల్గొన్న క్రీడాకారులను నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్, ఉమ్మడి నల్లగొండ జిల్లా కబాడీ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కర్తయ్య, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ లలిత, సిస్టర్ మాతీన, పాఠశాల పిఈటి జై.కిరణ్ కుమార్‌లు అభినందించారు.

# బీసీలకు చట్టసభల్లో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి




మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః బీసీలకు చట్టసభల్లో 50 శాతం రాజకీయ రిజర్వేషన్‌లు కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం బీసీ యువజన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభాలో అత్యధికంగా బీసీలు ఉన్నప్పటికి కూడా చట్టసభలలో బలహీనవర్గాల ప్రాతినిధ్యం పూర్తిగా తగ్గుతూ వస్తుందని, అగ్రవర్ణాల ఆధిపత్యంలో బీసీలు ఓటు బ్యాంకుగానే మిగిలిపోతున్నారని,చ చట్టసభల దిశగా బీసీలను రానీవ్వకుండా గ్రామస్థాయిలోని బీసీలను అణచివేస్తున్నారన్నారు. బీసీలకు కేవలం గ్రామాలలో చిన్న చిన్న పదవులు ఆశచూపి బీసీలను గ్రామ,మండల స్థాయి వరకు పరిమితం చేస్తూ రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా అగ్రవర్ణ కులాలే అధిపత్యం చెలాయిస్తున్నాయి అన్నారు. రాష్ట్రంలో బలహీనవర్గాల జనాభా అత్యధికంగా ఉన్నా అనుకున్న స్థాయిలో బీసీలు చట్టసభలలోకి అడుగు పెట్టలేకపోతున్నారని అన్నారు.కాబట్టి బీసీలకు చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తే బీసీలు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో బీసీలకు అవకాశం కల్పిస్తే పేదరిక నిర్మూలన దిశగా బీసీల బ్రతుకులు మారే అవకాశం ఉంటుందన్నారు. బీసీలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించి బలహీనవర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుని ఆ దిశగా అడుగులు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో తమ్మడబోయిన అర్జున్, జయరాజ్,రాపోలు పరమేష్,మురళీ,శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఎల్ఎఫ్ఎల్ ఉపాధ్యాయులకు శిక్షణ



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేయుచున్నటువంటి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం చిట్యాల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రెండో రోజు శిక్షణ కార్యక్రమనికి నల్లగొండ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ ట్రైనింగ్ సెంటర్ ను విజిట్ చేసి ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు వృత్తి పరంగా, బోధన పరంగా నైపుణ్యాలు పెంచుకోవాలని, విద్యార్థులలో ఆలోచించేటువంటి దృక్పధాన్ని, పరిసరాలను వినియోగించుకునే విధంగా బోధన అభ్యసన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తను బోధించే సబ్జెక్టు నందు కనీస సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలనీ, ప్రతి విద్యార్థి సబ్జెక్టుకు సంబందించిన విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యలు సాధించే విధంగా కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి మండల విద్యాధికారి పి.సైదా నాయక్, రిసోర్స్ పర్సన్స్ కరుణాకర్, అశోక్ రెడ్డి, అంజయ్య, రెహనా కౌసర్, కిరణ్ కుమార్, విజయ్, కృష్ణ, సీఆర్పీలు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## – పాసికంటి లక్ష్మీనరసయ్య చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ చేనేత కార్మిక సంఘం భువనగిరి పట్టణ సమావేశం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో కూరపాటి అంజయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ ఈనెల 26 సోమవారం హైదరాబాదులోని హిమాయత్‌నగర్ మగ్గంభవన్లో చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కూనంనేని సాంబశివరావు నెల్లికంటి సత్యంతో పాటు వివిధ చేనేత సంఘాల నాయకులు పాల్గొంటారని ఇట్టి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా చేనేత కార్మికులకు నిరంతరం పని కల్పించి గిట్టుబాటు కూలి ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని చేనేత సహకార సంఘాల ఎన్నికలు టెస్కో ఎన్నికలు జరపాలని సహకార సంఘాలకు రుణమాఫీ తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించి భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, జిల్లా అధ్యక్షులు కస్తూరి బిక్షపతి, కూరపాటి అంజయ్య,అంబటి యాదగిరి, ఎలగందుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై

# నాగార్జునసాగర్‌లో స్థల పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గానికి మంజురైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సంబంధిత అధికారులతో కలిసి నాగార్జునసాగర్ వద్ద స్థలాన్ని పరిశీలించడం జరిగినది. పెద్దవూర మండలం చలకుర్తిలో ఉన్న ప్రభుత్వ భూమి (ఎన్ఎస్ పి)ని ఆమె తనిఖీ చేశారు. ప్రస్తుతం ఆ స్థలంలో పల్లె ప్రకృతి వనాన్ని నిర్వహిస్తుండగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి గల అవకాశాలను ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ ప్రభుత్వ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ ప్రధాన రహదారిపై తరచూ సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు గాను ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు పరిశీలించి తగు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. కాగా బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో డిగ్రీ కళాశాల వస్తున్న దృష్ట్యా ఇదివరకు ఉన్న పాత బీఈడీ కళాశాలను తమకు కేటాయించాలని బీసీ రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యం జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా, వారి కోరిక మేరకు జిల్లా కలెక్టర్ పాత బిఈడి కళాశాల భవనాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఉన్న భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో మరమ్మతులు చేపట్టాలని, చెట్లు, మట్టి అన్నిటిని తొలగించి శుభ్రంగా చేయాలని, ర్యాంపుతో సహా, టాయిలెట్స్, తాగునీరు,విద్యుత్, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం భవనాన్ని తనిఖీ చేశారు. దాంతోపాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రికి వస్తున్న అవుట్ పేషెంట్ల సంఖ్య, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ,మందుల స్టాక్ రిజిస్టర్ అన్నింటిని పరిశీలించారు. అంతేకాక ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నగేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నంది కొండ మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థలానికి సంబంధించి, భవిత కేంద్రంలో కల్పించాల్సిన సౌకర్యాలు, తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు, ఏఈ లస్కర్లతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, పెద్దఊర ఎంపీడీవో నాయక్, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

### స్వర్ణగిరి స్వామివారికి

# అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన



భువనగిరి, మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఇంట్రా నల్గొండ డిస్టిక్ క్రికెట్ టోర్నమెంట్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్థానిక ఎస్ఎల్ఎన్ఎస్ కాలేజ్‌లో నిర్వహిస్తున్న ఇంట్రా డిస్టిక్ క్రికెట్ టోర్నమెంట్ రెండు ఇన్నింగ్ వర్షం కారణంగా మ్యాచ్ రద్దు చేసారు. ఈ సందర్భంగా రెండు టీమ్‌లకు ఒక్కో పాయింట్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఫస్ట్ ఇన్నింగ్‌లో నల్గొండ ఆరెంజ్ టీమ్ 184/10.నల్గొండ వెయిట్ టీమ్ 185/10.రెండు ఇన్నింగ్స్‌లో నల్గొండ ఆరంజ్ 175/10.నల్గొండ వెయిట్ 115/5 రన్ సాధించింది బాటింగ్‌లో జెశ్వంత్ 36బల్‌లకు 56 రన్ సాధించారు. బోలింగ్‌లో చింటూ రామ్ 6ఓవర్‌లో 19 రన్ 3వికట్స్ సాదించారు యరకాల సంజయ్ 2.5 ఓవర్‌లో 22 రన్ 3 వికిట్ సాధించారు అని క్రికెట్ అసోసియేషన్ ఇంచార్జి రాహులా సతీష్, అబోతుల కేతన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నల్గొండ అసోసియేషన్ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ అమీన్ బాబాకి ధన్యవాదములు తెలిపారు. ఈ పోటీలో భువనగిరి పట్టణంలో నిర్వహించడం చాల సంతోషంగా ఉంది అని తెలిపారు. ఈ క్రీడాకారులు రానున్న రోజులు ఉన్నత శిఖరము అధిరోహించాలి అని కోరారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్, ఉపాధ్యక్షులు వంగూరి పాండు, మోటె రాజు, కుక్క కుమార్, మోట మహేష్, ఎన్ ఎస్ యు ఐ టౌన్ ప్రెసిడెంట్ కుక్క అరుణ్, టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జయసూర్య, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ వరకాల భాను, యూత్ కాంగ్రెస్ మండల్ జనరల్ సెక్రటరీలు పెంట నవీన్, మహేష్, భాను, నాయకులు చేరాల మహేష్, వంశీ, సన్నీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి



వేడుకలను బుదవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు లు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం వారు ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుంభం చెన్నారెడ్డి, హైమద్, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, పందుల నర్సింహ, పాలకూరి యాదయ్య, జట్టగోని యాదయ్య, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, కాంగ్రెస్ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు సాగర్ల లింగ స్వామీ, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బోయపర్తి ప్రసాద్, జాల మణి, ఉప్పునూతల వెంకటేశ్వర్లు, దుబ్బ రవి వర్మ, పందుల ఉదయ్, దుబ్బ ప్రభాకర్, దండు లింగ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ




వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు దీటుగా భారతదేశాన్ని కూడా నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, మాజీ ఎంపీపీ నూతి రమేష్, రాజు, చెరుకు శివయ్య గౌడ్, బత్తిని సహదేవ్, ఉలిపే మల్లేశం, చిలుగూరి సత్తిరెడ్డి, కాసుల వెంకన్న, రేఖల ప్రభాకర్, బత్తిని సత్యనారాయణ, కీర్తి రమేష్, ఎండి సయ్యద్, దేశపాక సుదర్శన్, కాంట ఆరోగ్యం, కాటం గణేష్, రామకృష్ణారెడ్డి, వరుణ్ దండ మల్లికార్జున్ రమేష్ ఆరోగ్యం పాల్గొన్నారు.

**మర్రిగూడ :** భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దూరదృష్టి విజన్




ఉన్న గొప్ప నాయకుడని నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. భారతదేశానికి సాంకేతిక రంగాన్ని పరిచయం గొప్ప నాయకుడని అన్నారు. యువతకు 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల ఓటింగ్ అర్హత తగ్గించిన వ్యక్తిని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలను బలపరచాలని భారత రాజ్యాంగంలో 72వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చాడని ఆయన ఉద్ఘాటించారు. భారతదేశానికి ఎనలేని సేవలు అందించిన రాజీవ్ గాంధీ ఉగ్రవాదుల చేతిలో మరణించడం దురదృష్టకరమని ఆయన దిగ్భ్రాంత్రి చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు నివాళి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, సీనియర్ నాయకులు మహేశ్వరం సతీష్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బిచ్చనాయక్, మెండు నరసింహారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొడాల అల్వాల్ రెడ్డి, కొట్టం మాధవి రమేష్, ఐతపాక జంగయ్య, మాధగోని శ్రీను, మాతంగి నవీన్, ఎలిమినేటి సత్తిరెడ్డి, నాగరాజు గౌడ్, గొట్టిముక్కల దేవేందర్, పాక్స్ డైరెక్టర్ బాయ్ కాడి ఏడుకొండలు గౌడ్, పగడాల లింగయ్య, వంపు వెంకట్, పగడాల యాదయ్య, మాధగోని మహేష్, సిరుపంగి శ్రీనివాస్, ఆయా గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకై



ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలో రాజీవ్ చౌక్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం చేశారని, దేశంలో సాంకేతిక విప్లవంతో పాటు కంప్యూటర్ గాని తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు పారసీతయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, సిహెచ్ శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు గంధం యాదగిరి, మదర్, పాలూరి సత్యనారాయణ, ఈదుల కృష్ణయ్య,కాంపాటి శ్రీను,బాగ్దాద్, భాజాన్, పంది తిరపయ్య, బసవయ్య, సైదా నాయక్, అలీ భాయ్,ముస్తఫా, సంజీవ్, వీరబాబు, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



**కాపుగల్లులో**

కోదాడ మండలం లోని కాపుగల్లు గ్రామంలో జరిగిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్ర మంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత వరపు పాండు రంగా రావు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో త్రినాధ్ కాసాని శ్రీను కాసాని వీరయ్య, మీగడ లింగయ్య, జిల్లేపల్లి శ్రీను పాల్గొన్నారు.

**హాలియా :** బుధవారం హాలియా సెంటర్లో స్వర్గీయ, భారతరత్నలిమాజీ ప్రధాని



రాజీవ్ గాంధీ వర్ధంతిలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది, అనంతరం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. శ్రీలంక, సోవియట్ యూనియన్‌తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌని రాజా రమేష్ యాదవ్, సపవత్ పాడు నాయక్, మజహార్ మనుద్దీన్, కుందూరు రాజేందర్ రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, యువ నాయకుడు భానుచందర్ రెడ్డి, తక్కలపల్లి సైదులు, నెరమటి వెంకటరెడ్డి, రమణయ్య నకిరేకంటి సైదులు మాదిగ, చెరుపల్లి ముత్యాలు, పాంపాటి శ్రీనివాస్, సుంకరి హనుమంతరావు, రంజిత్, కరెడ్ల నరసింహ, కొంగరి రమణయ్య, సాగరా చారి, గార్లపాటి శేఖర్, వ రకాల శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి సురభి కిష్టయ్య, నాగలి నరేందర్, సురభి శేఖర్, మోటమర్రి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదరావు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపుటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆధునిక భారతానికి పునాదులు వేసి, అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి, ఆఖరి క్షణం వరకు దేశం కోసం, బ్రతికిన నేత, మహానేత మన స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, మండల సీనియర్ నాయకులు చింతకాయల నాగరాజు, మండవ శ్రీను గౌడ్, పనస విజయ్ కుమార్ గౌడ్, మధు శర్మ, గోవర్ధన్, చక్క కిషోర్, శెట్టి శ్రీను, శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూర్ :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, చిత్తలూరు సోమన్న, బాలెంల విద్యాసాగర్, చేడే మహేందర్, చేడె అంబేద్కర్, మందుల సోమన్న, చిప్పలపల్లి బాలు, బోడ యాదగిరి, దప్పు వెంకన్న, బాలెంల మహేందర్, మేకల పవన్, పూలపెల్లి రాజశేఖర్‌రెడ్డి, జోగు మధు, బండి అరుణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ 34వ వర్థంతి

## – ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ,మేజర్ న్యూస్ః టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహానేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్‌గాంధీ 34వ వర్థంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని రాజీవ్‌భవన్,రాజీవ్‌చౌక్ నందు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయ మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అని,ఆయన వర్థంతిని జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించుకుంటామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్,బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్,ఎన్‌ఎస్‌యూఐ, కిసాన్‌సెల్,ఐఎన్‌టియూసి నాయకులు, కార్యకర్తలు ,బిఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ప్రధాని



రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి 140 సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బ్యాంకుల జాతీయకరణ, ఆర్థిక వనరులను సమకూర్చడంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆనాటి నుండి ఈనాడు వరకు బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిషలు కృషి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి 1400 కోట్ల రూపాయలను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే మందుల సామెల్‌కే దక్కిందని అన్నారు. జిల్లా మంత్రుల ఆశీస్సులతో ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా నాయకులు కొండరాజు, దేవాలయ చైర్మెన్ సంజీవ, రాంబాబు, కుంచాల ప్రవీణ్‌రెడ్డి, గంగరాజు, తదితర కాంగ్రెఃస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వాసవివనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః వాసవిక్లబ్,వనితా క్లబ్‌ల వారి ఆధ్వర్యంలో పట్టణంలోని చలివేంద్రం వద్ద జూలూరు అశోక్‌రజిత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా



బుధవారం ప్రజలకు మంచినీరు,మజ్జిగ పంపిణీ చేశారు.కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, గెల్లి లక్ష్మీప్రసన్న, గెల్లి లక్ష్మీనరసింహారావు, ఐత కృష్ణ,సుమంత్, రాము,గరిణె జ్యోతి, చెరుకు కవిత,తాళ్లూరు శ్రీనివాస్, నోముల రామారావు, ఊటుకూరి నటరాజ్,ఓరుగంటి శ్రీనివాస్, అనిల్, చందా కిషన్, లక్ష్మణ్, బాల వెంకటేశ్వర్లు, అంబటి నగేష్ పాల్గొన్నారు.

# దేశానికి నూతన సాంకేతికను తీసుకవచ్చిన ధ్రువతార మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీనే

## – రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః భారతదేశాన్ని అనేక రంగాల్లో పునాదులు వేసి దేశానికి నూతన సాంకేతికతను తీసుకవచ్చిన ధ్రువతార మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీనేనని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్‌గాంధీ అని, అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటి మరువలేమని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్‌దేశ్‌ముఖ్,టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

## – కొత్త గోదాం, మార్కెట్‌యార్డు మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేయండి

## – మార్కెట్ స్థలం ఆక్రమించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

## – రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మార్కెట్ అభివృద్ధికి అందర ం కృషి చేసి రైతులకు,ప్రజలకు మెరుగైన సేవలు అందచేయాలని రాష్ట్ర నీటి పారు దల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్‌తో కలసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులో కొత్త నిర్మించుటకు అలా పాతగోదాం మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాలలో సబ్ గోదాంలు నిర్మించుటకు స్థలం అన్వేషించాలని అధికారులను ఆదేశించారు.మార్కెట్ కమిటీ సభ్యులు మార్కెట్‌యార్డులను స్టడీ టూర్ చేయాలని మంత్రి తెలిపారు.రైతులకు సమాజానికి ఉపయోగపడే ఏ పనికైనా నా పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.మార్కెట్‌యార్డు స్థలం,సివిల్ సప్లై గోదాం స్థలంలు ఆక్రమణకు గురికాకుండా అధికారులు పటిష్టమైన చర్యలు



తీసుకోవాలని సూచించారు.సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాధిక అరుణ్‌కుమార్ దేశ్ ముఖ్,ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మమ, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, అధికారులు,సిబ్బంది,మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంగ్య తండాలో భోగ్ బండారో పూజ నిర్వహణ

## పీఠాధిపతి శంకర్ మహారాజ్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం లోని సంగ్య తండ గ్రామంలో బోగ్ బండారు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి శంకర్ బావా లాల్ మహారాజ్ దుండిగల్ భవాని నుండి వచ్చారు, గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో, సుభిక్షంగా, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో అందరూ సుఖసంతోషంగా పాడిపశువులు సంపద అంతా బాగుండాలని చెప్పేసి ఈరోజు హెూమం యాగంలు గిరిజనులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, మోహన్ ,మాజీ సర్పంచ్ మిట్ట నాయక్,జయరాం, నునావత్ బిమ్లా నాయక్,రాములు, గ్రామ పెద్దలు, ప్రజలు మహిళలు, అందరూ పాల్గొన్నారు.

# అరణ్యాం

అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృాఎతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృాఎద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృాఎశ్యమైన చర్య. ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం.

# ములకలపల్లి కుమారి పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

## – సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ





మునగాల, మేజర్‌న్యూస్ : ములకలపల్లి కుమారి పార్టీకి చేసిన సేవలు మరువలేని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రంలు అన్నారు. మంగళవారం అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు సతీమణి ములకలపల్లి కుమారి, బుధవారం భౌతిక ఖాయం పై పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ములకలపల్లి రాములు పార్టీ నాయకుడిగా ఎదగడంలో కుమారి పాత్ర మరువలేనిదని అన్నారు. పార్టీ నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా తన భర్త రాములు ఎన్నికై ప్రజా సేవలో ఉన్నప్పుడు ఆమె ఎంతో ఓర్పుగా ఉంటూ అన్ని విధాలుగా ఆయనకు సహాయ, సహకారాలు అందించారని అన్నారు. ఇంటికి వచ్చే నాయకులకు, కార్యకర్తలను ఆప్యాయతగా పిలుస్తూ వారికి భోజనాలు పెట్టే వారన్నారు. భర్త పార్టీ పనిలో ఉండగా ఆమె కుటుంబ బాధ్యతలు చూస్తూ పిల్లలను పెంచిపోషించిందని అన్నారు. మునగాల మండలంలో శత్రువుల భారీ నుండి పార్టీని, కార్యకర్తలను కాపాడటంలో ములకలపల్లి రాములు ఎంతో కృషి చేశారని అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో జరిగే అనేక ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ములకలపల్లి రాములుకు చేదోడు వాదోడుగా ఉండటమే కాకుండా పార్టీ, ప్రజా సంఘాల కార్యక్రమాల్లో పాల్గొనేదని అన్నారు. పార్టీ, ప్రజా సంఘాల మహాసభలు జరిగిన సందర్భంగా వాలంటీర్ గా అనేక సేవలు అందించడంలో కుమారి ముందువరుసలో ఉండేది అన్నారు. పార్టీ బాధ్యతలో ఉన్న నాయకులకు కుటుంబ బాధ్యతలు చూసే మహిళలు చాలా బాధాకరమైన అన్నారు. కుమారి మృతి పట్ల సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున సంతాపం సానుభూతి తెలిపారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో సమావేశాలను కుమారి చాలా ఉత్సాహంగా పాల్గొనేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమంలో గత 30 ఏళ్లుగా పనిచేస్తున్న సందర్భంలో అనేకసార్లు నేను వారి ఇంటికి వెళ్లిన సందర్భంలో చాలా ఆప్యాయతతో పలకరించి కలగొలుపుగా ఉండేది అన్నారు. రాములుకు అండదండలుగా ఉండే కుమారి మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఈ అంతిమ యాత్రలో సిపిఎం సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు,డిజి నరసింహారావు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,మల్లు లక్ష్మి,బండారు రవికుమార్, ఎండి.జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పెట్ల స్కైలాబ్ బాబు, ఆర్.వెంకట రాములు, ప్రసాద్, నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, డబ్బికారు మల్లేష్ సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, చినపాక లక్ష్మీనారాయణ భువనగిరి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, కోట గోపి, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొప్పన పద్మ జగన్ పాల్గొన్నారు.

# రోజువారి మందులతో క్షయవ్యాధి నివారణ మరింత సులభం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రోజువారి మందులతో క్షయవ్యాధిని మరింత సులభంగా తగ్గించవచ్చని మండల వైద్యాధికారి వేణుగోపాల్‌నాయక్ అన్నారు.



బుధవారం మండలంలోని లక్కవరం గ్రామంలో నిర్వహించిన క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరంలో ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, రాత్రి వేళలలో జ్వరం, బరువు తగ్గడం,కళ్లల్లో రక్తజీరలు కనపడినట్లయితే క్షయవ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని, క్షయవ్యాధి నిర్ధారణ అయినట్లయితే రోగికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. క్షయ రోగి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే సంవత్సరానికి ఆ ప్రాంతంలో 12 నుంచి 15 మందికి క్షయవ్యాధి వ్యాప్తి చేసే అవకాశం ఉన్నందున ప్రజలు సమీప ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని తెలియజేశారు. కార్యక్ర మంలో సూపర్‌వైజర్ పద్మ, ఎల్‌టి రమేష్,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, ఉద్దగిరి శ్రీనివాస్, వరలక్ష్మి,ఆశా కార్యకర్తలు శార,హర్షకుమారి ,సుజాత పాల్గొన్నారు.

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని మేరెడ్డిశాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిగా పనిచేస్తున్న సి.హెచ్.ఎల్‌ఎన్‌రెడ్డి పదవి విరమణ సందర్భంగా గ్రంథాలయ పాఠకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని సిహెచ్‌ఎల్‌ఎన్‌రెడ్డి దంపతులను శాలువా, పూల మాలలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా ఎల్‌ఎన్‌రెడ్డి గ్రంథాలయానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రాజకీయ కుట్రలో భాగమే ఉద్యమనేత కేసీఆర్‌కు నోటీసులు

## – మాజీ జడ్ పిటిసి కొప్పుల సైదిరెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: కాళేశ్వరం ప్రాజెక్టుపై వేసిన కమిషన్ విచారణ పూర్తి అయిందని త్వరలోనే తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందని అంటూనే నేడు కమిషన్ గడువు పూర్తి కావస్తున్న సమయంలో తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును నెరవేర్చిన ఉద్యమనేత కేసీఆర్ విచారణకు రావాలని నోటీసులు అందించడం రాజకీయ కుట్రలో భాగమేనని తెలంగాణ సమాజం పరిగణిస్తుందని మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వేపలసింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ అపర భగీరథుడిగా గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ సస్యశ్యామలం చేసి దేశంలోనే తెలంగాణను భారతదేశ ధాన్యాగారంగా మార్చారని అన్నారు. కానీ సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తూ ఎన్‌డిఎస్‌ఏ రిపోర్టును తుంగలో తొక్కి రైతుల భూములను ఎండబె ట్టడమే కాక కేసీఆర్‌పై కాళేశ్వరం ముసుగులో రాజకీయకుట్రకు తెరలేపారన్నారు. ఇటువంటి రాజకీయ ప్రేరేపిత నోటీసులు న్యాయస్థానాల ముందు నిలబడవని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కక్షపూరిత రాజకీయాలకు చోటులేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు మానుకుని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు అన్నెం శిరీషకొండారెడ్డి, గుజ్జుల సుజాతఅంజిరెడ్డి, బిఆర్‌ఎస్ మండల నాయకులు సారెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఇసుక దందాను అరికట్టాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : పట్టణంలో జరుగుతున్న ఇసుక దందాలు చూస్తుంటే సామాన్య,మధ్యతరగతి ప్రజలకు కళ్లుబైర్లు కమ్ముతున్నాయని, తక్షణమే దృష్టి సారించిఇసుక దందాలు అరికట్టాలని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుఆర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని మూసి పరివాహక ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు కట్టుకునేందుకు సుమారు లక్ష రూపాయలకు పైగా ఇసుకకే ఖర్చు కావడం చూస్తుంటే ఇల్లు కట్టుకోవాలనే ఆలోచన సామాన్య మధ్యతరగతి ప్రజలు విరమించుకుంటున్నారని ఇది ఇందిరమ్మ పాలన అని ఇది ప్రజాపాలన అని రోజు మంత్రులు ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తే అవినీతి అక్రమాలకు అంతేలేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ జోక్యం అధికమైందని మరో పక్క అధికారులు చేతికి అందినంత దోచుకుంటున్నారని ఇదెక్కడి ప్రజాపాలన అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు అధికారం పోతే భవిష్యత్తులో అధికారం రాదని స్థానిక నాయకత్వానికి అర్ధమయినందున అయిన కాడికి దోచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఇది కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మంచికాదని ఆయన హితవు పలికారు. రానున్న రోజుల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలతో కలిసి ప్రత్యక్షంగా ఉద్యమించేందుకు తగు కార్యచరణ రూపొందిస్తామన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాజేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి హుస్సేన్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

కనగల్, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను వేగవంతం చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మండలంలోని తేలకంటి గూడేంలో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఆమే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ వర్షా కాలంలో లోపు ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయాలని గుత్తెదారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 107 ఇందిరమ్మ ఇండ్లకు తేలకంటిగూడేం గ్రామంలో లబ్దిదారులను ఎంపీక చేసిందన్నారు.ఇందులో 71 ఇండ్లు గ్రౌండులేవల్ పూర్తి కాగా 48 ఇండ్లు బేస్మెంటు స్థాయిలో ఉండగా,2ఇండ్లు రూఫ్ స్థాయితో పూర్తి అయినట్లు వివరించారు.ఇప్పటి వరకు 44 ఇండ్లకు సంబంధించిన బిల్లులు చేయడం జరిగిందని తెలిపారు.లబ్దిదారులతో నేరుగా మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏండ్ల తరబడి ఇక్కడ గుడిసెల్లో నివాసం ఉంటున్న నిరుపేదలకు లబ్దిచేకురడం సంతోషకరం అన్నారు.లబ్దిదారులు నేరుగా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్‌కుమార్,మాజీ సర్పంచ్ బోగరి రాంబాబు తదితరులు పాల్గోన్నారు.

# నేడే ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

## దశ్రు నాయక్

నల్గొండ, మేజర్‌న్యూస్ : ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని గురువారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ తెలిపారు. జిల్లా నుండి 11376 జనరల్, 1578 ఒకేషనల్, మొత్తం 12954 మంది పరీక్షలకు హాజరు అవుతున్నారని ఈనెల 22 నుండి 29 వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు, ఉదయం 9 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు గాను మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుండి 6 వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు 4 రోజులపాటు నిర్వహించనున్నట్లు డిఐఈఓ పేర్కొన్నారు.

సూర్య



# యాదాద్రిలో 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి

## – కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ళను ప్రణాళిక బద్దంగా చేపట్టడంతో పట్టు సాధించిందనే చెప్పవచ్చు. ధాన్యం కొనుగోళ్లు అంటేనే కత్తి మీద సాము లాంటిది. ధాన్యం రాకను బట్టి ముందుగా అంచనా వేయడం, ముందస్తు ప్రణాళికలు చేపట్టటం ఒక ఎత్తు అయితే, ప్రణాళిక పరంగా ముందుకు సాగుతున్న వరుడు కరుణించకపోతే అన్నదాత అతలాకుతలమైపోతాడని వేరే చెప్పక్కర్లేదు. అన్నదాత శ్రమ వృధా కాకముందే ఆరుగాలం కష్టం కళ్ళముందే కన్నీరు పెట్టించకముందే అధికార యంత్రాంగాన్ని ప్రణాళిక బద్ధంగా నడిపించడంలో జిల్లా కలెక్టర్ పడిన శ్రమ అంతా ఇంతా కాదు. కంటి మీద కునుకు లేకుండా రోజువారి నివేదికలు తెప్పించుకుంటూ లోటు పాట్లను సవరించుకుంటూ అధికారులను క్షేత్రస్థాయిలో పరుగు పెట్టిస్తూ ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించి విజయవంతం చేస్తుండడంతో రైతాంగ కుటుంబాలు ఆనందం అంతా ఇంతా కాదు. అన్నదాతలు పండించే పంటకు మద్దతు ధర ఇవ్వాలని, రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు భుజస్కంధాన వేసుకోవడంలో యాదగిరి జిల్లా ముందంజలో నిలిచింది. రైతన్నకు అండగా నేనున్నానంటూ రేయంబ వళ్ళు కంటికి రెప్పలా కాపాడుతూ తేమ శాతం రాగానే కొనుగోలు చేస్తూ అదే రోజు రవాణా చేపడుతూ రైతు ఖాతాల్లో సొమ్ము జమ అయ్యే వరకు నిర్విరామ కృషి చేసిన ఘనత యాదాద్రి భువనగిరికి దక్కింది. జిల్లా పాలకులు ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి సమర్ధవంతంగా నడిపించేందుకు ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారులను నియ మించి, నిత్యం నిర్వహణ కేంద్రం కొనుగోళ్లు పనితీరు తెలుసుకోవడంతో ఆయా కేంద్రాలను సందర్శిస్తూ అధికారులకు సిబ్బందికి సూచనలు సలహాలు అందిస్తూ ముందుకు నడిపిస్తున్నారు. లారీల కొరత ఉండ డంతో టాస్క్ ఫోర్స్ సహకారంతో హైవే పై వెళ్లే ఇతర ఖాళీ వాహనాలను సైతం మళ్లించి ధాన్యం తరలించేందుకు చర్యలు తీసుకున్నారంటే రైతన్న పై చూపిన శ్రద్ధ అంతా ఇంతా కాదు. ప్రస్తుతం జిల్లాలో 2.50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయగా మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోళ్లు వేగవంతం చేస్తూ ముందుకు నడిపిస్తు న్నారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో 500 కోట్లు జమ చేశారు. ఇంకను 40 నుండి 50 కోట్లు మాత్రమే జమచేయాల్సి ఉంది. అన్నమాటకు కట్టుబడే విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా సొమ్ము రైతు ఖాతాలో జమ చేసేలా కొనుగోలు కేంద్రాల సిబ్బందికి శిక్షణతోపాటు అవగాహన కల్పిం చారు. ధాన్యం కొనుగోళ్లలో చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులందరూ ధాన్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ధైర్యం చెప్పారు. రైతన్నలకు ధాన్యం నాణ్యత పై ప్యాడిక్లీనర్లు అవసరం ఉన్నదని కలెక్టర్ దృష్టికి రావడంతో అత్యవసర యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి కేంద్రాలకు అందించడంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు. ఐకెపి, పిఎసిఎస్, ఎఫ్.పి.ఓ.ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిరోజు సందర్శించి నిర్వ హణ తీరును తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా లేకపో వడంతో అధికారులను సిబ్బందిని అదనంగా నియమించాలని హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలు ఉన్నాయన్న సూచనలతో 24 గంటలు అధికారులు అందుబాటులో ఉండాలని, అవసరమైనచోట 30 మంది ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లలను వేగవంతం చేస్తున్నారు జిల్లా కలెక్టర్ హనుమంతరావు. అకాల వర్షాలు పడుతున్నాయని రైతులు అధర్యపడవద్దని, ధైర్యం కోల్పోరాదని, ధాన్యం తడిసిపోకుండా పట్టాలు కాని, టార్పాలిన్లు కాని ఏర్పాటు చేసుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. వర్షాలకు తడిసినా, ఆరబెట్టుకోవాలని, ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని, చివరి ధాన్యం గింజ వరకు కొనుగోళ్లు నిర్వహిస్తామని, అధికార యంత్రాంగం మీ వెంటే ఉండి నిర్విరామంగా కృషి చేస్తుందని రైతులకు కలెక్టర్ చెప్పడంతో రైతుల్లో ధైర్యం వచ్చింది. దాంతో రైతన్నలు ధాన్యం నాణ్యతపై దృష్టి పెట్టి కొనుగోళ్లకు సహకరించడంతో ప్రశాంతంగా సజావుగా కొనసాగుతున్నాయి.


# రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నల్గొండ జిల్లా బ్యూరో



డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారం నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు వీటి కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కత్తుల కోటి, దుబ్బ అశోక్ సుందర్ కాంగ్రెస్ యువజన నాయకులు కంచర్ల ఆనంద రెడ్డి పిల్లుట్ల శివలతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. పార్టీ శ్రేణులంతా రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల కార్యదర్శిగా చిలంచర్ల ప్రభాకర్



మునగాల, మేజర్‌న్యూస్ : సిపిఐ మండల కార్యదర్శిగా చిల్లంచర్ల ప్రభాకర్‌ను మరో మారు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల మహాసభలో ఆయనను ఎన్నుకోవడం జరిగింది. ప్రభాకర్ వరుసగా నాలుగోసారి మండల కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేరువేరు ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తాను శక్తివంతం లేకుండా పనిచేస్తానని చెప్పారు తనపై నమ్మకం ఉంచి వరుసగా నాలుగు పర్యాయాలుగా కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల మనలోని పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు ముగిసిన వేసవి ఉచిత శిక్షణ శిబిరం




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ పరిధిలోని కోమర బండలో ఈనెల7 నుంచి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం బుధవారం తో ముగిసింది. విద్యార్థులు ఈ శిబిరంలో ఇంగ్లీష్, గ్రామర్, డాన్స్, మ్యూజిక్, ఇండోర్ గేమ్స్ వంటి ఆయా అంశాలపై అవగాహన కల్పించినట్లు నిరహుకలు తెలిపారు. ముగింపు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు శిక్షణ పొందిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అదేవిధంగా అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, పిటి కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టం విలువ తెలిసిన నాయకుడు ప్రజలకు అందుబాటులో ఉండే సేవకుడు బాలన్న

## - ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్







చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని తీదేడు, నెల్వాలపల్లి, ఉప్పరిపల్లి, తిర్మలాపూర్ గ్రామాలలో 57 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని, సకాలంలో రోడ్ల నిర్మాణం పూర్తిచేయాలని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే తండాల్లో, గూడేల్లో, మారుమూల పల్లెల్లో ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. నెల్వాలపల్లి గ్రామం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముచ్చటించి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. గత పాలకులు కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేదింటి కలను సాకారం చేసేందుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి బృహత్తర కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు. గూడు లేని వారి గోస తీర్చడానికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో వెంకటంపేట మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, యాదగిరి, నెల్వాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, ఎంపీడీవో సుజాత, పంచాయతీ రాజ్ ఏ ఈ.జీవన్ సింగ్ తదితరులు ఉన్నారు. అనంతరం మండలంలోని పలు వివాహ శుభకార్యాలలో పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.